# "ఇదా ప్రపంచం?"

రచన: "శ్రీ"

★

నన్ను అందరూ మానసిక శాస్త్రజ్ఞుడంటారు. నేను విదేశాలలో పరిశోధనలు జరిపి పేరుసంపాదించానని మాకుటుంబీకులు గర్వపడతారు. నాకు కూడా నా అంత గొప్పవాడు ప్రపంచంలో లేడని గర్వం ఉంది.

మానసిక శాస్త్రజ్ఞుడిని అవడంవల్ల నా వేషభాషలు సాదాగానే ఉన్నా అప్పుడప్పుడు డిగ్నిటీ తగ్గుతుందేమోనని పాశ్చాత్య నాగరికత ఒడిలో శరణు తీసుకుంటూ ఉంటాను.

మాఇంటి వారందరూ ధనవంతులవడంవల్లనాకు డబ్బుకు కొదువలేదు. కావలసినంత ఖర్చు పెడతాను. నా ఆనందానికీ, నా భోగభాగ్యాలకీ, నాక్రీడా వినోదాలకీ, నాకుటుంబానికీ ఏమీ లోటులేకుండా జరిగిపోతూంది.

ఒకనాడు ఒంటరిగా మా ఊరివద్దనున్న మైదానంమీద సాయంకాలం పూట షికారుకని బయలుదేరా. ఒక ఇసుక గుట్టపై కూర్చుని ఆకాశంలో పోయే కొంగల పంక్తులు చూస్తున్నా. ఒకదాని వెనుక ఒకటిగా, ఒకదాని ప్రక్క నొకటిగా వరుస తప్పకుండా పోతూ ఉంటే నా మానసికతత్వం మనుష్యుల మీాదేగాని, మానవేతరులమీాద పనిచేయలేదన్నట్లుగా, కారణం తెలుసుకోలేక పోయాను. ఆ విషయం ఆలోచిస్తూ మానవలోకాన్ని మరచాను.

ఇంతలో "ఆకలి బాబూ" అన్న ఒక మానవ సోదరుని ఆర్తనాదం నా మానసిక పరిశోధనను భంగంచేసింది. కళ్ళు తెరచిచూచాను. జీర్ణించి, శీర్ణించిన శరీరంలో, ఎముకల గూడనబడే ఒక జీవం నాకళ్ళఎదుట నిలబడింది. అటువంటి దృశ్యంచూచినా నీకు హృదయం లేదా, కరుణకూడా కరిగిపోతుందే అని లోకం అంటుందేమోనని జేబులో నుంచి ఒక కానీ విసిరిపారేశాను. దానిని తీసుకుని నడచిపోయింది ఆ జీవం.

ఆనాడు జరిగిన సంఘటన నా జీవితంలో ఒక ఘట్టం. నామనస్సు మారిపోయింది. నా పరిశోధన మరియొక దిశవైపుకు సాగింది. "ఆహారమా? ధనమా??" అనేమాట నా మానసిక పరిశోధనకు కేంద్రమయింది. నేను మైదానంలోనికి పోయేటప్పుడు నాతో కొన్నిరొట్టెలు కూడా తీసుకుని వెళ్ళేను.

ఒకచోట రొట్టెను, ఒక కాగితంలో మరికొంచెం దూరంలో ఒక రూపాయి

(తరువాయి 56 వ పేజీలో)

అర్ధనారికి అపరిమితమైన జ్వరం. ముందు డాక్టరు పరీక్షచేసి అది టయిఫాయిడ్ అని చెప్పాడు తర్వాత మెదడు జబ్బనీ, సుమారు ఓ నెల్లాళ్ళపాటు విశ్రాంతి తీసుకోవాలనీ, మళ్ళా చెప్పాడు. పాపం గోవిందరావూ, పంకజా విధీవిరామం లేకుండా యిరవై నాల్గుగంటలూ అతని మంచానికంటిపెట్టుకుని కాచుక్కూచున్నారు. నాలుగోవారం అతని జ్వరం కాస్త యెడపెట్టేదాకా—

"ఇప్పుడింక గాబరా పడక్కర్లేదు లెండి" అన్నాడు డాక్టరు. అర్ధనారి జబ్బు మరి కొన్నాళ్ళకి నయమై ఆరోగ్యవంతుడయాడు.

"నేను హరిజనున్ని, పాపాత్మున్ని, అబద్ధాలాడే దుర్మార్గుణ్ణి. నేను పెళ్ళి చేసుకోను. భగవంతుడికోసమేనా నన్ను యిటుపైని మరిచిపో" అన్నాడు. అర్ధనారి.

పంకజ చిరునవ్వు నవ్వుతూ —"నేను నీ జాతి గురించి విచారిస్తున్నానా అర్ధనారీ? మనిద్దరం యెందుకనవసరంగా విడిపోవాలి? నువ్వు హరిజనుడవైతే పోయిందేముంది? బ్రాహ్మడివై తేవొచ్చేదేముంది? మాకా తేడాలుండవని ముందుగానే చెప్పానుగా!"

యీ మాటలు విని అర్ధనారి కొంసేపు తెల్లబోయాడు. అయినా ఆఖరికంతకూ అతనంగీకరించలేదు.

"పంకజా, నీకు జాతుల్తో నిమిత్తం లేదని నాకు తెలుసు కాని నేను హంతకుణ్ణి. నా తల్లిదండ్రుల్నీ, అన్నయ్యనీ, చేతులారా చంపుకున్నాను" అంటూ జరిగిన కదంతా పూస గుచ్చినట్టు చెప్పాడు

అర్ధనారి పూర్తిగా ఆరోగ్యం పొందగానే తను వుద్యోగానికి రాజీనామా పెట్టి స్వగ్రామం కొక్కులాయాకి తిరిగొచ్చేశాడు. ఇప్పుడతను మరి యమ్మ ఆలయంలో చిన్నన్కూలు నడుపుతూన్న ఓ బైరాగి!

(37 వ పేజీ తరువాయి)

పెట్టేను. కుక్కలు రొట్టె ముక్కలు లాక్కుపోకుండా నా పరిశోధనాలయ శిబ్బంది కాస్తున్నారు.

అలాగే ఆలోచిస్తూ కూర్చున్నాను. ఒక బిచ్చగాడు "ఆకలి బాబూ" అంటూ వచ్చేడు. నేను "పో! పొమ్మ" న్నాను. అటువైపు వెళ్ళేడు. నాకు ఆత్రుతా ఎక్కువయింది. నా కళ్ళు రెప్పవాలనీకుండా పరికిస్తున్నాయి. గుండె దడదడా కొట్టుకుంటూంది. బిచ్చగాడు పరిశోధనా స్థలాన్ని సమీపిస్తున్నాడు. నాబుర్రలో ప్రపంచం గిర్రున తిరిగిపోతూంది. దాస్యం, దారిద్ర్యం తాండవిస్తూన్న దృశ్యం ఆ ప్రపంచంలో కనిపిస్తున్నాయి.

ధణాం...! నాగుండె ఆగిపోయింది. ప్రపంచం మునిగిపోయింది దారిద్ర్యంలో, దాస్యంలో, ధనంలో!!! కళ్ళు తిరిగిపోయినయి. బిచ్చగాని చేయి అప్రయత్నంగా రూపాయిమీద పడింది. రెండో చేయి రొట్టె ముక్కలకై జరగబోతూంది. ఇంతలోనే ఒక కుక్క నా పరిశోధన శాఖ శిబ్బందిని తప్పించుకుని వచ్చి రొట్టె ముక్క నోట కరచుకుంది.

మానవుని మానసిక శాస్త్రం! అనుకోకుండా నానోటివెంట "ఇదా ప్రపంచం" అన్నమాట వెలువడింది.